తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


స్టేట్ రౌండప్
STATE ROUNDUP



# దంచికొడుతున్న ఎండలు

## 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

నల్లగొండ,ఏప్రిల్1: రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి. సూర్యుడి ప్రతాపంతో ఉదయం నుంచే ఉక్కపోత మొదలవుతున్నది. పొద్దున 9 గంటలకే భానుడు భగభమంటున్నాడు. రాబోయే 5 రోజులపాటు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతారణ కేంద్రం తెలిపింది. 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాడ్పుల ముప్పు అధికంగా ఉంటుందని పేర్కొంది. నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెంలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మరో రెండు రోజుల్లో ఉష్ణో గ్రతలు 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉన్నట్టు అధికారులు తెలిపారు. కాగా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు.





# మోడీ ఫోటో పెట్టుకుంటే గెలవలేరు

అందుకే రామజపం చేస్తున్న బిజెపి

కరీంనగర్ అభివృద్ధికి బండి చేసిందేమీ లేదు

మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

సిద్దిపేట,ఏప్రిల్1: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫొటోతో గెలిచే పరిస్థితిలో లేరని..అందుకనే అయోధ్య రాముడి ఫొటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రామజపం చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాముడు అందరివాడన్నారు. 5 ఏళ్లలో కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. తాను జిల్లాను ఎలా చేశానో ప్రజల అందరికీ తెలుసునని చెప్పారు. సోమవారం నాడు కోహెడ మండలంలోని శనిగరం పెద్ద చెరువును ఆకస్మికంగా సందర్శించారు. శనిగరం గ్రామంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని , అక్కడ అవసరమైన మిగతా 2లో..

# కొత్త ఆర్థిక సంవత్సరంలో స్టాక్ మార్కెట్ పరుగులు




న్యూఢిల్లీ,ఏప్రిల్1: కొత్త ఆర్థిక సంవత్సరం తొలి ట్రేడింగ్ రోజున స్టాక్ మార్కెట్ లాభాల్లో ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీ తొలిసారిగా గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లకు దన్నుగా నిలవడంతో సెన్సెక్ 74,000 మార్కును తాకింది. బీఎస్ఈ సెన్సెక్స్ దాదాపు 363 పాయింట్ల లాభంతో 73,968.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది.

మిగతా 2లో..

# రైతులకు న్యాయం చేసేందుకు పక్కా ప్రణాళిక

## ట్యాపింగ్‌లో చట్టప్రకారమే కఠిన చర్యలు

## మంత్రి శ్రీదర్ బాబు వెల్లడి




పెద్దపల్లి,ఏప్రిల్1: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు వెళుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో చట్టప్రకారం శిక్షపడుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాలు అధిక శాతంలో పడకపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వం మాటల వరకే పరిమి తం తప్పా ఆచరణలో పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందిస్తుందన్నా రు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం. ఆ తర్వాతే ఎన్నికలకు మిగతా 2లో..

# ఫిరాయింపులతో బూజు పడుతున్న రాజకీయ వ్యవస్థ

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్1: ఫిరాయింపులతో రాజకీయ వ్యవస్థ బూజు పడుతుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. కేసిఆర్ పంటలు ఎండిపోతున్నాయి అని ముమ్మాటికీ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం పరామర్శ చేయలేదన్నారు. కేసీఆర్ గతం నెమరు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ చేసే డిమాండ్ బాగానే ఉంది కానీ నువ్వు ఎంత ఇచ్చావ్..? అని ప్రశ్నించారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లు



మిగతా 2లో..

# కొత్త ఆర్థిక సంవత్సరంలో స్టాక్ మార్కెట్ పరుగులు

మొదటిపేజీ తరువాయి..

ఆద్యంతం లాభాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 74,254.62 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుని ఆల్ టైమ్ హైకి చేరింది. చివరికి 323.20 పాయింట్ల లాభంతో 74,014.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 135.10 పాయింట్ల లాభంతో 22,450 వద్ద స్థిరపడింది.కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి ట్రేడింగ్ రోజున స్టాక్ మార్కెట్‌లో వృద్ధిని కనబరిచిన స్టాక్‌ల గురించి మాట్లాడినట్లయితే, %జీూఔ% స్టీల్, టాటా స్టీల్, దివీస్ ల్యాబ్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ , లార్సెన్ %డ% టూబ్రో ,హిందుస్థాన్ యూనిలివర్, %ూదీ×% కంపెనీలు లాభాలతో ముగిసాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 83.40 గా ఉంది.ఐషర్ మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, బజాజ్ ఆటో, ఎల్‌టిఐ మైండ్ ట్రీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ, టెక్ మహీంద్రా, ఎం అండ్ ఎం, రిలయన్స్ ఇండస్ట్రీ కంపెనీ ,షేర్లు నష్టాల్లో చేరాయి. ఆయిల్, గ్యాస్, బ్యాంక్ 0.5 శాతం పెరిగాయి. బీఎస్ ఈ మిడ్ క్యాంప్ ఇండెక్స్ 1.6 శాతం పెరిగాయి. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెండ్ క్రూడ్ బ్యారెల్ 86. 64 డాలర్లు, బంగారం ఔన్సు 2,270 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతున్నాయి.



# రైతులకు న్యాయం చేసేందుకు పక్కా ప్రణాళిక



మొదటిపేజీ తరువాయి..

పోతామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీ సీట్లు గెలవడం కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎంపీ టికెట్ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాని సింగ్ తదితరులు ఉన్నారు.

# మోడీ ఫోటో పెట్టుకుంటే గెలవలేరు


మొదటిపేజీ తరువాయి..

బోర్ వేల్స్ వేసుకోవడంతో పాటు అదనపు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సెక్రెటరీతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల్లో తరగతి గదులకు కలర్స్ వేయడంతో పాటు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. కాంగ్రెస్ (అనీనిణస।బబ) కరువు తెచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటున్నారని.. కానీ బీఆర్ఎస్ తెచ్చిన కరువు ఇదని ఎద్దేవా చేశారు. గ్రామానికి , మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి గ్రామగ్రామాన పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కొంతమంది భూ పంచాయతీలల్లో తనను ఇన్వాల్వ్ చేస్తున్నారని.. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.

# ఫిరాయింపులతో బూజు పడుతున్న రాజకీయ వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..

అన్నట్టు కేసిఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇవ్వాళ గోదావరి లో కొన్ని నీళ్ళు ఉన్నాయి అంటే సీపీఐ పోరాటంతో వచ్చిన మిడ్ మానేరు వల్లనే అని క్లారిటీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులను ఆదుకోవాలన్నారు. ఫిరాయింపుల గురించి కేసిఆర్ మాట్లాడితే సిగ్గు పడాలన్నారు. వాటిని ప్రోత్సహించిందే కేసిఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపుల చట్టం కోరలు లేని నాగు పాము లాంటిదే అన్నారు. ఫిరాయింపులతో రాజకీయ వ్యవస్థ బూజు పడుతుందన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలిపారు.



# తాగు నీటి సమస్య రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్01(ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లాలో ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.తాగు నీటి సమస్య, ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వడగాల్పులు నుండి రక్షణ పై సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లాలలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి సరిపడా తాగు నీటిని అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను బాధ్యతలు అప్పగించాలని సూచించారు.మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీ లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఇప్పటికే సూక్ష్మ ప్రణాళిక రూపొందించి గ్రామం వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో మిషన్ భగీరథ నీళ్ళు సరిపడా ఉన్నాయని అయినప్పటికీ ని వాటిని సరైన ప్రణాళిక ప్రకారం సరఫరా చేసేవిధంగా అధికారులను ఆదేశించారు.ప్రత్యామ్నాయంగా అన్ని చేతి పంపులు మరమ్మతు చేయించడమే కాకుండా అవసరమైతే వ్యవసాయ బోర్లను లీజు కు తీసుకొని తాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల, గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వరి కొను కేంద్రాల ఏర్పాటు పై మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో అన్ని మౌలిక సౌకర్యాలతో అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని ఆదేశించారు .చలువ నీడ, తాగు నీరు తో పాటు కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని పరికరాలు ఉండాలని, కనీస మద్దతు ధర తెలిపే ఫ్లెక్సీలు , రైతులకు సమస్యలు ఏమైనా వస్తె వెంటనే ఫోన్ చేసేందుకు సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీ ప్రతి కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.అన్ని రైస్ మిల్లులు 24 గంటలు నడవాలని జిల్లా నుండి ఇవ్వాల్సిన ధాన్యం ప్రతిరోజూ ఎఫ్.సి ఐ. కి పంపించేవిధంగా చూడాలని సూచించారు.బాయిల్డ్ రైస్ మిల్లులు అన్ని పనిచేసి బియ్యం ఇచ్చేవిధంగా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ను సూచించారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు రిపేర్లు,నిర్వహణను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పనుల అంచనాలు సిద్ధం చేసి జూన్ 10 లోగా మరమ్మతులు పూర్తి అయ్యే విధంగా చర్యలు




తీసుకోవాలని సూచించారు.మండల స్థాయి సమావేశం నిర్వహించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.

### వడదెబ్బ నుండి రక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లాలో ఏ ఒక్కరూ వడదెబ్బకు గురి కాకుండా కార్యాచరణ చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ ఆదేశించారు.
అన్ని ప్రాథమిక కేంద్రాల్లో వడదెబ్బకు వెంటనే చికిత్స అందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రతి ఆశ కార్యకర్త వద్ద అవసరమైన మేరకు ఒ ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉండాలని అవసరమైన వారికి వెంటనే ఇచ్చేవిధంగా చూడాలన్నారు.ఉపాధి హామీ కూలీలు ఉదయాన్నే వెళ్లి 12 గంటల వరకు తిరిగి వచ్చేసేవిధంగా చూడాలని డి.ఆర్.డి. ఒ ను ఆదేశించారు.పనిచేసే చోట చలువ నీడ, తాగునీరు, ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రజలు సైతం మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీరు తాగుతూ ఉండాలని కోరారు.కలుషిత నీరు కానీ ఐస్ తో కుడిన కూల్ డ్రింక్ లు జ్యూస్ లు తాగవద్దని సూచించారు. ఏమాత్రం వడదెబ్బ తగిలినట్లు అనిపిస్తే వెంటనే ఒ ఆర్.ఎస్ తాగడం వైద్యం చేయించుకోవాలి అని తెలిపారు. వడదెబ్బకు తీసుకోవాల్సిన చర్యల పై రూపొందించిన గోడ పత్రిక ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.వడదెబ్బ,కొనుగోలు కేంద్రాలు, తాగు నీటి తదితర సమస్యల పై ఫిర్యాదుల కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.కంట్రోల్ రూమ్ నెంబర్ 08545-220353,220351అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

### – తపస్ జిల్లా శాఖ డిమాండ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి): 2010కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి,నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో



జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులకు అనేక అడ్డంకులు సృష్టించడం వల్ల ఎంతోమంది ఉపాధ్యాయులు పదోన్నతులకు నోచుకోకుండా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో బాధాకరమని అన్నారు.

ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్న ఉపాధ్యాయులను టెట్ రాయమని షరతు విధించడం సబబు కాదు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి టెట్ తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు,మండల గౌరవ అధ్యక్షులు భీమ్ రెడ్డి, మఖ్తల్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్,రాకేష్,తపస్ మండల నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశువులు చనిపోతున్న పట్టించుకోని పశు వైద్యాధికారులు

మర్యాక్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): పశువైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల పశువులకు సకాలంలో వైద్యం అందించకపోవడంతో మృతి చెందుతున్నాయని మండలంలోని రైతులు మండల పరిషత్ కార్యాలయం వద్ద మృతి చెందిన పశువుతో సోమవారంధర్నా నిర్వహించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన వెటర్నరీ హాస్పిటల్ ను ఎంపీడీవో కార్యాలయం కు అప్పగించి, శిథిలవస్థలో ఉన్న భవనాన్ని పశు వైద్య కేంద్రంగా ఏర్పాటు



చేయడం వల్ల సకాలంలో పశువులకు మందులు పంపిణీ చేయకపోవడం, పశువైద్యాధికారులు పశువులకు మందులు పంపిణీ చేయడం టీకాలు అందించకపోవడంతో అనారోగ్యం పాలై లక్షలు వెచ్చించిన పశువులు మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు పశు వైద్యాధికారులకు మొరపెట్టుకున్న పెడచెవిన పెడుతున్నారని వైద్య సదుపాయం అందించకపోవడంతో మ-ర్యాకు గ్రామానికి చెందిన రాజన్న గారి శ్రీకాంత్ రెడ్డి పాడి పశువు అనారోగ్యంతో మృతి చెందింది సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని గత రెండు నెలలలో మండలంలోని రైతులకు సంబంధించిన సుమారు ఐదు పాడి పశువులు మృతి చెందాయని మండల పశువైదికారి పట్టించుకోకపోవడం, శితిలవస్థలో ఉన్న భవనంలో పశువులకు సంబంధించిన మందులు ఉండడంతో ఎలుకలు వచ్చి ఇబ్బంది పెడుతున్నాయని ప్రభుత్వం స్పందించి వెంటనే వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

### త్రాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం

### నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు

### పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి

### ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలి

### త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్01:** రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి, జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయాం క్ మిత్తల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.... వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండి, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల, గ్రామ స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు.స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు.పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిజర్వాయర్లలో త్రాగునీటికి అవసరమైన మేర సమృద్ధిగా నీరు అందుబాటులో ఉందని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని సీఎస్ పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులను సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యం తో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణ చేసి, క్షేత్ర స్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు.పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బలకు గురి కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇంకా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు.వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు .

వడ గాలులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు






పాటించాలని, వడ గాలులకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో త్రాగునీటి కేంద్రాలు ప్రారంభించాలని, ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

త్రాగునీటి సరఫరా అంశాన్ని పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని, జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పట్టిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బస్టాండ్ లో ఓ అర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ని ఆదేశించారు. అలాగే జిల్లాలోని వివిధ పాఠశాలలో కల్పించాల్సిన మౌలిక వసతులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఇవ్వాలని సంబంధిత అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జాన్ సుధాకర్,జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,జిల్లా పంచాయతీ అధికారి అనిత, డిఆర్డిఏ రాజేశ్వరి, సివిల్ సప్లై డిఎం దేవదాస్, డీఎస్ఓ సుదర్శన్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ వెంకట్ రెడ్డి,మిషన్ భగీరథ ఏంట్రా ఈఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర పదాధికారులు సమావేశంలో పాల్గొన్న మారుతి కిరణ్



పరిగి, ఏప్రిల్ 01 : (ప్రజా జ్యోతి) హైదరాబాదు లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అలాగే రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర పదాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షుల సమావేశంలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర పదాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయం

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 0 1(ప్రజా జ్యోతి): ఈ సంవత్సరం జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద అన్ని ప్యారా మీటర్స్ ను క్లియర్ చేసి స్టేట్ లో ప్రథమ స్థానాన్ని సాధించడం జిల్లా కు గర్వ కారణమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అభినందించారు. సోమవారం టేలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు పక్కా ప్రణాళిక తో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్యను పెంచుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, గ్రామ పంచాయతి పనులలో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య రాకుండా చూసే బాధ్యత పంచాయతీ సెక్రటరీ, మండల స్పెషల్ అధికారులదేనని, వేసవి ని దృష్టి లో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు, జంతువులకు త్రాగు నీరు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్న గ్రామాలలో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులు మానిటరింగ్ చేసే ఒక వ్యక్తి ని ప్రతి హ్యాబిటేషన్ కు ఏర్పాటు చేసి పనులు చేయించాలన్నారు. లేబర్ తక్కువ ఉన్న గ్రామాలపై దృష్టి పెట్టి గ్రూప్ ఏర్పాటు చేసి లేబర్ సమావేశాలు నిర్వహించి అంచనా ప్రకారం ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి గ్రామానికి ఉపయోగపడే పనులను 100 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా పంచాయతీ సెక్రటరీలు చూడాలని అన్నారు. టెలికాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , ఏం పి డి ఓ లు ఏపిఓ లు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లాలో 122 కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరిస్తున్నాం

- రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలి
- జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యానాయక్



వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి): రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా వరి కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. సోమవారం బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలో 122 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 8 మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా, మిగతా మండలాల్లో ఏప్రిల్ 4న పూర్తిస్థాయిలో కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రబీ 2023-24 సంవత్సరానికి గాను 1,93,350 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అంచనా నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రేడ్-1 వరి ధాన్యానికి మద్దతు ధర 2203 రూపాయలు కాగా, సామాన్య వరి ధాన్యానికి 2183 రూపాయల మద్దతు ధరను పొందవలసిందిగా అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అదనపు కలెక్టర్ తో పాటు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ బాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని నిలిపివేసిన పోలీసులు

- వివరాలు వెల్లడించిన ఎస్ఐ విఠల్ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కోటబస్ పల్లి గ్రామానికి చెందిన తుకారం కుమారుడు సంజీవ్ 20 సంవత్సరాల యువకుడికి కర్ణాటక రాష్ట్రం చించోలి తాలూకా మియార్ కు చెందిన బైర్ కమ్మరి కులానికి చెందిన ఓ మైనర్ బాలికతో వివాహం నిశ్చయించారు. ఇట్టి విషయం తెలుసుకున్న కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తన సిబ్బందితో అక్కడి వెళ్లి బాల్య వివాహాన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన బైర్ కమ్మరి కులానికి చెందిన అంబోజి కుమార్తెను పెళ్లి చేసేందుకు నేను చేసినట్లు చెప్పారు. పెళ్ళి కుమారుడు పెళ్లి కుమార్తె ఇద్దరూ కూడా మైనర్ కావడంతో బాల్య వివాహ నిర్మూలన చట్ట ప్రకారం ఇరు కుటుంబాల పెద్దలతో సంప్రదించి పెళ్లిని నిలిపివేశామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాలికకు 18 సంవత్సరాలు బాలురలకు 21 సంవత్సరాలు పూర్తి కానిదే వివాహం చేయడం చట్టరీత్యానేరమన్నారు. బాల్య వివాహాలు చేస్తే ఎంతటి వారైనా ఊరుకునేది లేదని హెచ్చరించారు. చట్టం ప్రకారం భలే వివాహాలు చేస్తే ఇరు కుటుంబాల పెద్దల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



ధారూర్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి) వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు మండల పరిధిలోని కేరెళ్ళి,ఎబ్బనూర్ గ్రామాలలో త్రాగునీటి సరఫర ఎలా ఉందో అని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను డిపిఓ,మండల అభివృద్ధి అధికారిని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ నీళ్లు రాని రోజు బోరేవెల్స్,చేతిపంపుల ద్వారా ప్రజలకు త్రాగునీటిని ప్రజలకు అందించాలని పాడైన చేతిపంపులకు మరమ్మతులు చేపట్టే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ,జయ సుధ,మండల అభివృద్ధి అధికారి నర్సింలు,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్,ఏపీఓ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన పోలీసులకు శిక్షణ కాలం ఎంతో విలువైనది

- జిల్లా ఎస్పీ కోటి రెడ్డి





వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి): తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 280 మంది మహిళా ఎస్సిటిపిసి అభ్యర్థులు ఫంక్షనింగ్ ఆఫ్ డీపీవో %d% మెయింటనెన్స్ రికార్డ్ విషయం పైన శిక్షణ కోసం సోమవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అభ్యర్థులతో సమావేశమై మాట్లాడుతూ, పోలీస్ అధికారులు శిక్షణ కాలంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణ, ఏకగ్రాతతో శిక్షణ లో చెప్పే విషయాలను నేర్చుకోవాలన్నారు. పోలీస్ అధికారులకు శిక్షణ కాలం చాలా విలువైనదని, ఎవ్వరు ఇట్టి సమయాన్ని వృధా చేయకుండా శిక్షణలో చెప్పే విషయాలను శ్రద్ధగా నేర్చుకోవాలన్నారు. శిక్షణ కాలంలో నేర్చుకున్న ప్రతి ఒక అంశం సర్వీస్ కాలంలో ఉపయోగపడుతుందని చెప్పారు. అభ్యర్థులకు ఏదైనా విషయంలో అనుమానం ఉంటే అధికారులకు అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. జోతిర్మని, ఎఆర్ డిఎస్పి వీరేషం, టిఎస్పిఎ డిఎస్పిలు కృష్ణ, రవీందర్ రాజు, ఆర్ఐలు డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ, ముస్లిం సోదర భావానికి ప్రతీక రంజాన్

- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) : హిందూ, ముస్లిం సోదర భావానికి ప్రతీక రంజాన్ అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఓల్డ్ బోయినపల్లి లో అస్లాం అనే ముస్లిం సోదరుడు ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ సోదర భావాన్ని పెంపొందింప చేస్తుందని అన్నారు. రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేరి సతీష్ రెడ్డి, యాదగిరి, చున్ను పాష, హుస్సేన్ మరియు స్థానిక ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.



# ఆఫీస్ సబార్డినేటర్ జలీల్ పాషా అనారోగ్యంతో మృతి

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేసిన ఎంపీఓ రమేష్





బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జలీల్ పాషా ఆఫీస్ సబ్ ఆర్డినేట్ విధులు నిర్వహిస్తున్నాడు, సోమవారం రోజు తన స్వంత గ్రామం గౌతపూర్ లో అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బషీరాబాద్ మండల్ ఎంపీఓ రమేష్, సూపర్ డెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేర్ ఖాన్, వారి కుటుంబ సభ్యులను పరమాసించి, ప్రభుత్వం తరఫున అంత్యక్రియలకు 20వేల రూపాయలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి

# మోమిన్ పేట హాస్టల్‌లో మెరుగైన వసతులు కల్పించాలి

## - నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రజాసంఘాల నాయకులు



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** మోమిన్ పెట్ మండల కేంద్రంలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మెరుగైన వసతులు కల్పించి హాస్టల్ నిర్లక్ష్యానికి కారణమైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని సిడబ్ల్యుసి కి సి ఆర్ పి ఎఫ్, పి ఓ డబ్ల్యు, ఎం వి ఎఫ్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ విచారణ చేపడతామని ప్రజా సంఘాల బృందం సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. సిడబ్ల్యుసి స్పందిస్తూ హాస్టల్ లో నెలకొన్న సమస్యల పైన పూర్తి విచారణకు కమిటీని వేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు సి ఆర్ పి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్ , పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై గీత, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ హాస్టల్ అద్వాన పరిస్థితుల పట్ల సరైన సమగ్ర విచారణ జరిపించి నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి విద్యాశాఖ అధికారుల పైన చర్యలు తీసుకోని హాస్టల్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలోకి మార్చాలి అన్నారు. జిల్లాలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం కావడానికి పూర్తిగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే సమస్యల పైన స్పందించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చర్యలు లేకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య రాములు, ఆశ ఉమా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయానికి కేరాఫ్ కాంగ్రెస్

## - మండల పరిధి ప్రయోజనాలు మీకు కనబడడం లేదా

## - అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు

## - స్థానిక వనరులు స్థానికులకే చెందాలి

## - మండల పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**యాలాల్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక వనరులను స్థానికులకు చెందకుండా చేస్తూ ప్రజల ప్రయోజనాలను పాతర పెట్టిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక వనరులను స్థానిక ప్రజలకే అందించడం జరిగిందన్నారు. తాండూరు పరిధిలోని కాగ్నా నుండి త్రాగునీరు కొడంగల్ కు అందించడానికి ఏర్పాటు చేసిన పైప్ లైన్ యాలాల మండల పరిధిలోని 9 గ్రామాల గుండా వెళ్లడం జరిగిందన్నారు. ఆ తొమ్మిది గ్రామాలకు ఈ నీరే త్రాగునీటిగా ఉపయోగపడేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఈ పైప్ లైన్ కు అనుబంధం గా ఉన్న తొమ్మిది గ్రామాలకు నీటి సరఫరా బంద్ చేయడం జరిగిందన్నారు. నేషనల్ హైవే పనులు జరుగుతున్న ఈ సమయంలో పైప్ లైన్ ప్రదేశాన్ని మార్పు చేయడంతో పాటు తొమ్మిది గ్రామాలకు నీటి సరఫరా నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ విషయాన్ని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తొమ్మిది గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక వనరులు స్థానికులకే అందించాలని పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాములు, అక్కంపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, బండమీదిపల్లి సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు కృష్ణ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన

# యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## - వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యనాయక్




**కొడంగల్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి న్యూస్** రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపత్యంలో వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సోమవారం కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారుబి. బి18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకుని తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో కొడంగల్ మండల తహసీల్దార్ బీ. విజయ్ కుమార్, బొంరాస్ పేట, దౌల్తాబాద్, మద్దూర్, దుద్యాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, రెవిన్యూ సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## - కోర్టు ఆటంకాలను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

## - విద్యావంతుల వేదిక నాయకులు రవీందర్ గౌడ్, గౌరారం గోపాల్

**కొడంగల్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి న్యూస్ ::** ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల అన్ని రకాల బిల్లులను చెల్లించాలని విద్యావంతుల వేదిక పక్షాన సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో .317 జీవో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం వేసిన త్రీ మెన్ కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం గారికి వినతిపత్రం అందజేస్తూ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వివిధ వ్యక్తిగత , ఆరోగ్య అవసరాల కోసం జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ రుణాల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరం దాటినా బిల్లులు చెల్లించకపోవడం సరికాదని వెంటనే చెల్లించాలని కోరారు. పదిహేను వాయిదాల పిఆర్సీ బకాయిలను, సరెండర్ సెలవుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2022 ,2023 సంవత్సరాలలో ఎస్ఎస్సి స్పాట్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే పైకం చెల్లించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ఏప్రిల్ 23వ తేదీన రిలీవ్ చేయాలని కోరారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికల్లా ప్రతి పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యా వాలంటీర్లను నియమించాలని , నమోదు పెంపు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు.



## ప్రభుత్వ ఉద్యోగాల మీద

# ఆధారపడకుండా యువత స్వయం శక్తితో ఎదగాలి

## - మన ఊరి మెస్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాల కోసమో ఎదురు చూడకుండా, ఎవరిమీద ఆధారపడకుండా స్వయం శక్తితో రాణించి, జీవితంలో అభివృద్ధి సాధించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ ఆర్టిఓ ఆఫీస్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన మన ఊరి మెస్ ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు రుచి సూచి శుభ్రత తో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే పలువురు ప్రశంసలు పొందుతూ జీవితంలోఎదగాలని అన్నారు. స్వయం శక్తితో ఎదిగే యువతకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రవీందర్ సాగర్, శేషాద్రి నాయుడు, మరియు స్థానిక నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రా

## బాటసారుల దాహార్తిని
# తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి
### – కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** చలివేంద్రాలు బాటసారిల దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఉపయోగపడతాయని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రా కేంద్రాన్ని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఇరు తెలుగు రాష్ట్రాల ఓసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జీ.కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అవున రవీందర్ రెడ్డి ప్రజలకు మజ్జిగా అందచేయడం అందించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సంఘం సభ్యులు ఆనంద్ రెడ్డి, మందడి సుధాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సలర్ దాసరి శంకర్ రెడ్డి, సభాపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, కొత్త దామోదర్ రెడ్డి, సులోచన రెడ్డి,మరియు రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మోడీ బిల్డర్స్ భవన నిర్మాణ పనులు చేస్తుండగా
## చనిపోయిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన
# బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి,ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం మోడీ అపార్ట్మెంట్ బిల్డర్స్ భవన నిర్మాణ పనుల్లో గుర్రాల సత్యనారాయణ, అనే కార్మికుడు ప్రమాదవశాత్తు గత 19వ తారీకు శుక్రవారం రోజున పైన అంతస్తు నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. భవన కార్మికుడు గుర్రాల సత్యనారాయణ భార్య లక్ష్మికి, ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు, మరొకరు కుమార్తె ఉన్నారు. కార్మిక నాయకుడు రవిసింగ్ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి హుటాహుటిన బయలుదేరి కార్మికుడు గుర్రాల సత్యనారాయణ కుటుంబానికి, మోడీ బిల్డర్స్ అపార్ట్మెంట్ యజమాన్యంతో బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ పలుమార్లు చర్చించి చనిపోయిన సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఎనిమిది లక్షల రూపాయలు నష్టపరిహారం ఇప్పించి కుటుంబానికి బాసటగా నిలిచిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, శ్రీనివాస్ చారి, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## మదరసా విద్యార్థులకు బహుమతులు అందించిన
# ఎస్‌జె డబ్ల్యూహెచ్‌ఆర్‌సి ప్రతినిధులు






**శేరిలింగంపల్లి,మార్చ్01(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం,న్యూ హఫీజ్ పేటలో సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎండి. బసీరుద్దీన్, ట్రెజరర్ ఎండి.గౌస్ ఉద్దీన్,లింగంపల్లి ప్రతినిధులు ర్యాంకులు సాధించిన మదరస విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ జాతీయ ఛైర్మెన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. న్యూ హాఫీజ్ పేటలోని మదరసలో విద్యార్థులు ర్యాంకులు సాధించి,ఉత్తమ ప్రతిభ కనబరిచారని, అలాంటి విద్యార్థులను ప్రోత్సాహిస్తూ తమ సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ప్రతినిధులను నేషనల్ ఛైర్మెన్ డా కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా ఛైర్మెన్ డా.జి.హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా.నోముల సంపత్ గౌడ్ లు అభినందించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం వీరు చేస్తున్న కృషి చాలా అభినందనీయం అని జాతీయ కమిటీ అభివర్ణించింది.ఈ కార్యక్రమంలో ఎండి.బషీరుద్దీన్,ఎండి. నాసీరుద్దీన్, ఎండి.గౌస్ ఉద్దీన్, ఎండి.ఫిరోజ్, ఎండి.ఫాహీం ఉద్దీన్,సయ్యద్ నావాజ్ అలీ, షేక్. చాంద్ పాషా,జానీ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్
# అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
### – ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి నియోజకవర్గంలోని పరిధిలో బాలాజీ నగర్, కెపిహెచ్బి డివిజన్లోని వివిధ పార్కుల్లో వాకర్స్ తో కలసి ఆత్మీయ సమ్మేళనం లో పలువురు స్థానిక నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ రాగిడి లక్ష్మారెడ్డిని మల్కాజ్గిరి ఎంపీ గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గానికి అనేక నిధులు మంజూరు చేసి ఎంతో అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతున్న అభివృద్ధికి ప్రజలు ప్రజలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పట్టం కట్టారని కోరారు. అందువల్ల చేసిన మేలుకు కృతజ్ఞతగా మనం తిరిగి అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవ ర్గం నుంచి రాగిడి లక్ష్మారెడ్డి ని పార్లమెంటుకు పంపుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగుడాల శిరీషా బాబురావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన చించోడ్ అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):-** రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పోలేమోని భీమమ్మ( 70) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన %దీ=ూ% పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్, ఉప సర్పంచ్. కాశన్న, సుధాకర్, లక్ష్మణ్, మత్య, జంగయ్య, తిరుమలేష్, గ్రామస్తులు, %దీ=ూ%నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో మార్వాడి
# యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ నూతన కార్యాలయం ప్రారంభం







**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** గుజరాత్ రాష్ట్రం రాజ్ కోట్ లోని మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ నూతన కార్యాలయాన్ని అక్షర ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ భాగస్వామ్యంతో హైదరాబాద్ కూకట్ పల్లిలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్వాడి యూనివర్సిటీ ప్రో వయిస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ బీ జడేజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ బీ జడేజా మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వము నుండి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహించిన అత్యంత తక్కువ కాలేజీల్లో మార్వాడి యూనివర్సిటీ ఒకటి అని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ బీ జడేజా మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వము నుండి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహించిన అత్యంత తక్కువ కాలేజీల్లో మార్వాడి యూనివర్సిటీ ఒకటి అని తెలియజేశారు.480 పైచిలుకు కంపెనీలు, క్యాంపస్ ఇంటర్వ్యూ చేయడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. 54 దేశాలకు చెందిన అంతర్జాతీయ విద్యార్థులు, 22 రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులు మార్వాడి యూనివర్సిటీలో చదువుతున్నారన్నారు. అత్యున్నతమైన నాణ్యతా ప్రమాణాలతో కూడుకున్న కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ క్వాలిఫైడ్ అధ్యాపకులతో విద్యను అందిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ కన్యాపురి శ్రీనివాసులు, డైరెక్టర్స్ సుధాకర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, రఫీ, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎల్పితో తన పరిధిని విస్తరించిన హెూస్ట్బుక్స్




**హైదరాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** దేశంలోని మధ్య తరగతి, పెద్ద ప్రీమియం ఎంటర్ప్రైజెస్ కోసం ఎంటర్ప్రైజ్ బిజినెస్ మేనేజ్మెంట్ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన హెూస్ట్ బుక్స్ లిమిటెడ్, ఆస్టర్ బిజినెస్ సొల్యూషన్స్ ఎల్ఎల్ పితో సరికొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఆస్టర్ బిజినెస్ సొల్యూషన్స్ ఎల్ఎల్ పి మేనేజింగ్ పార్ట్నర్ మహ్మద్ అతీక్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం కంపెనీ పంపిణీ, సేవా సామర్థ్యాలను కొత్త శిఖరాలకు పెంచిందన్నారు. ఏవీపీ చానెల్ బిజినెస్ హెడ్ శ్వేతక్ సింగ్, మరియు హెూస్ట్ బుక్స్ లిమిటెడ్ జోనల్ బిజినెస్ హెడ్ బాలాజీ సుబ్రమణియన్ లు మాట్లాడుతూ ప్రీమియం ఎంటర్ప్రైజెస్లో ముఖ్యంగా తయారీ, హెూటల్, రెస్టారెంట్, పంపిణీ రంగాలలో హెూస్ట్బుక్స్ యొక్క సమగ్ర సాఫ్ట్వేర్ సొల్యూషన్లను స్వీకరించడానికి ఎల్ఎల్ పి ముందుందన్నారు.

# జీవోల ప్రకారం సభ్యత్వాలు ఇవ్వాలి

– హైకోర్టులో న్యాయవాదుల వాదన

– న్యాయవాదుల వాదన పట్ల హర్షం వ్యక్తం చేసిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 1 తలకొండపల్లి)** మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో ముదిరాజ్ మత్స్యకార్మికులకు నూతన సంఘాలు ఏర్పాటు కాకుండా మరియు సభ్యత్వాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ వివిధ కారణాలతో సభ్యత్వలను నిరాకరిస్తూ వస్తున్న దానిపై హైకోర్టులో నేడు సీనియర్ న్యాయవాది డిఎల్ పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ పక్షాన వాదనలు వినిపించడం జరిగిందని ముదిరాజ్ సంఘం తలకొండపల్లి మండలాధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ అన్నారు. ఈ రోజు హైకోర్టులో డి ఎల్ పాండు ముదిరాజ్, వేదవికాస్ ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, శ్రీకాంత్, రాజశేఖర్ నాయక్, భార్గవులు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బల్ల సత్తయ్య ముదిరాజ్, గుండ్లపల్లి శ్రీనివాసు ముదిరాజ్, గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్ వేసిన కేసుతోపాటు, మరో నలభై కేసులును హైకోర్ట్ వచ్చే సోమవారం తీర్పు వెలువరించనుంది. (చెప్పనుంది)సహకార చట్టం, ప్రభుత్వ జీవోలు 98, 74, 6, 4 ల ప్రకారం ముదిరాజు మత్స్య కార్మికులకు న్యాయం జరగాలని కోర్టును కోరడం జరిగినది. ముదిరాజు గంగపుత్ర పక్షాన వాదనలో విన్న కోర్ట్ 08-4-2024 (సోమవారం) రోజు తీర్పులు ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజుల వృత్తి రక్షణ కోసం, ప్రభుత్వ జీవోలకు అనుగుణంగా నూతన మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు మరియు సభ్యత్వాలు ఇచ్చేందుకు గాను ముదిరాజ్ మత్స్యకార్మికుల పక్షాన వాదించిన న్యాయవాదులు అందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ జాతి ప్రయోజనాలు, అభివృధికి హర్నిశలు ఎప్పటికప్పుడు వెన్నంటి ఉంటున్న ముదిరాజ్ పెద్దలందరికీ ముదిరాజ్ మత్స్య కారులందరి తరపున తలకొండపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతరెడ్డికి పారిశుద్ధ్య కార్మికుల మద్దతు



**కూకట్పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** కేపీహెచ్బీ కాలనీ డివిజన్ కు చెందిన ఆటోల్లో చెత్త తరలించే పారిశుద్ధ్య కార్మికులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి మద్దతును ప్రకటించారు. పారిశుధ్య కార్మికులు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిని కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి అన్నివర్గాల ప్రజల నుంచి విశేష ఆధారాభిమానాలు లభిస్తున్నాయని చెప్పారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సారధ్యంలో నియోజకవర్గంలో పార్టీ తిరుగులేని శక్తిల బలోపేతం అవుతుందని, వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరుతున్నట్లు చెప్పారు. అన్నివర్గాల ప్రజల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతరెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించి ఈ విజయాన్ని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామని సతీశ్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నాణ్యత ఉండేలా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలి

– హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్









**మొయినాబాద్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హిమాయత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ కోరారు. సోమవారం నాడు హిమాయత్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ పాఠశాల పిల్లలకు నాణ్యత లేని దొడ్డు బియ్యం ఆహారాన్ని అందిస్తున్నారని గుర్తించినట్లు చెప్పారు. అంతేకాకుండా ఆ ఆహారం వాసన రావడం జరిగిందని రమేష్ ముదిరాజ్ తెలిపారు. పిల్లలు కూడా సరిగా తినకుండా చెత్త బుట్టిలో వేస్తున్నారని అన్నారు. ఇది చాలా బాధాకర విషయమని అన్నారు. పిల్లకు తగిన పౌష్టిక ఆహారం, సన్నబియ్యం ఆహారాన్ని ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# జర్నలిస్టుల పై బీజేపీ దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి హుజురాబాద్ లో ఎస్సీ ల పై దాడి చేయించారని వాటి వివరాలను ప్రెస్ క్లబ్ లో వివరిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు గుండాలుగా ప్రవర్తించి వారి పై భౌతిక దాడులకు దిగడం, ఫర్నిచర్ ను ధ్వంసం చెయ్యడం అనాగరిక చర్య అని, అదే విదంగా వార్త కవర్ చేస్తున్న విలేకరి పైన దాడి చెయ్యడం దారుణమని అన్నారు. దాడి చేసిన వారి పై కేస్ నమోదు చేసి రిమాండ్ కు పంపించాలని డిమాండ్ చేశారు. సత్యం నిజాలు చెప్పే వారంటే బీజేపీ కి భయం అని వాటిని అరికట్టడం కోసం భౌతిక దాడులకు దిగడం వారికి ఏపాటి ఓర్పు, సహనం ఉందో తెలుస్తోందని కావున మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే మాత్రం ప్రశ్నించిన వారు ఎవరైన సరే విలేఖరులు కూడా బాధితులే కాబట్టి దేశంలో విద్వేశం తగ్గి శాంతి సామరస్యం ఉండాలంటే బీజేపీ చేస్తున్న అన్యాయాలను మీడియా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వారిని ఓడగొట్టాలని కోరారు. జర్నలిస్టుల పై ఎటువంటి దాడిలు జరిగినా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అన్నారు. పోలీస్ వారు కూడా నిందితులను అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు.



# కామ్రేడ్ దప్పు కృష్ణ ఆశయాలను కొనసాగిస్తాం

– వ్యవసాయ కార్మిక సంఘం షాద్‌నగర్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీను నాయక్



నందిగామ, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి): కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం షాద్ నగర్ వ్యవస్థాపక నాయకులు కామ్రేడ్ దప్పు కృష్ణ ఆశయ సాధన కోసం పని చేస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీను నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యాలయంలో ఆయన 11వ వర్ధంతి సందర్భంగా ఆయన పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారు మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గం లోని ప్రజలు కుల వివక్షకు గురవుతుంటే ఆ వివక్షను రూపుమాపే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు .కృష్ణ సేవలు దళిత గిరిజనులకు ఇల్లు లేని పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని ప్రజలను చైతన్యం చేయుటకు సైకిల్ పాదయాత్రను చేసి ప్రజలను చైతన్యం చేశాడు.అదేవిధంగా గ్రామాలలో కుల వివక్షను రూపు మాపాలని ఉద్దేశంతో గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యవంతం చేశాడు .ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మీదిపేట రాజశేఖర్ ,ఈశ్వర్ నాయక్, భుజంగ రెడ్డి, మీనాజ్ బేగం ,కావాలి రాజు లక్ష్మి, శ్రీకాంత్, రమేష్, నవీన్ ,బుద్ధుల జంగయ్య, పల్లెమోని శివ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్

# అన్ని డివిజన్‌ల మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి ) తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మొగిలి రావు ఆదేశాలతో, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి అధ్యక్షతన ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ కమిటీలను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి కమిటీలకు సంబందించిన నియామక పత్రాలు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లడుతూ మహిళల అన్ని రంగాల్లో ముందుండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఒక్క మహిళకు వివరించి అందరికి పథకాలు అందేలా చూడాలని, రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫియా బేగం, సెక్రటరీ జాజుల రమ్య, అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో జర్నలిస్టుల పై బీజేపీ దాడిని ఖండిస్తున్నాం

– సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి ) ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి హుజురాబాద్ లో ఎస్సీ ల పై దాడి చేయించారని వాటి వివరాలను ప్రెస్ క్లబ్ లో వివరిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు గుండాలగా ప్రవర్తించి వారి పై భౌతిక దాడులకు దిగడం, ఫర్నిచర్ ను ధ్వంసం చెయ్యడం అనాగరిక చర్య అని, అదే విదంగా వార్త కవర్ చేస్తున్న విలేకరి పైన దాడి చెయ్యడం దారుణమని అన్నారు.దాడి చేసిన వారి పై కేస్ నమోదు చేసి రిమాండ్ కు పంపించాలని డిమాండ్ చేశారు. సత్యం(నిజాలు) చెప్పే వారంటే బీజేపీ కి భయం అని వాటిని అరికట్టడం కోసం భౌతిక దాడులకు దిగడం వారికి ఏపాటి ఓర్పు,సహనం ఉందో తెలుస్తోందని కావున మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే మాత్రం ప్రశ్నించిన వారు ఎవరైన సరే విలేఖరులు కూడా బాధితులే కాబట్టి దేశంలో విద్వేశం తగ్గి శాంతి సామరస్యం ఉండాలంటే బీజేపీ చేస్తున్న అన్యాయాలను మీడియా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి వారిని ఓడగొట్టాలని కోరారు. జర్నలిస్టుల పై ఎటువంటి దాడి జరిగినా సీపీఐ ఖండిస్తుందని అన్నారు.పోలీస్ వారు కూడా నిందితులను అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిక

అల్లాదుర్గం ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం ఆధ్వర్యంలో సోమవారం గడి పెద్దాపురం గ్రామానికి చెందిన నాయకులు జహీరాబాద్ ఎంపీ బిబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. గడి పెద్దాపూర్ మాజీ ఎంపిటిసి జి నరసమ్మ తో పాటు నాయకులు సునీత, లక్ష్మి, ఆంజనేయులు, నాగులు, సుమారు 30 మంది కార్యకర్తలలు టిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరారు, వీరికి ఎంపీ బీబీ పాటిల్ కాషాయ కండువా కప్పు సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నందన్ గౌడ్, మారుతి, వసంత తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రామాయణ కల్పవృక్షం





శేరిలింగంపల్లి,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): సంగీత, నృత్య మహోత్సవం అయిన 'రామాయణ కల్పవృక్షం' హైదరాబాద్‌లోని సీసీఆర్టీ క్యాంపస్‌లో ముగిసింది. ఈ ఉత్సవాలు కళా ప్రియుల మనస్సును దోచుకున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే,ఈ ఉత్సవాలకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధి చెందిన కళాకారులు తమ అద్భుత ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఇందులో క్లాసికల్ నుంచి పాపులర్ వరకు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రదర్శనలతో పాటు చర్చలు, వర్క్‌షాప్‌లు, సంస్కృతం,డిజిటల్ కళలు, పుస్తక ఆవిష్కరణలు జరిగాయి. చివరి రోజు కార్తీక్ అయ్యర్ థ్రిల్లింగ్ సంగీతం ప్రేక్షకులను కట్టిపడేసింది. రిజాయిసింగ్ ఇన్ రఘు – బ్యాండ్ ఫ్యూజన్ సంగీతంలో ప్రసిద్ధ కర్ణాటక సంగీతం ఎంతో హాయిగా సాగింది. అది ప్రేక్షకులను నృత్యంతో పాటు చప్పట్లు కొట్టేలా చేసింది. అంతకుముందు దుష్యంత్ శ్రీధర్ ఉపన్యాసం ఇచ్చారు. ఆభాస్ మాల్దాహియార్ తాజా చారిత్రక పుస్తకం – బాబర్ – ది చెస్‌బోర్డ్ కింగ్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం రచయిత శివకుమార్‌తో చేసిన చర్చ చరిత్ర రచనలో అనేక అంశాలను స్పృశించింది. ఈ సందర్భంగా రామాయణ కల్పవృక్షం క్యూరేటర్ ఆనంద శంకర్ జయంత్ మాట్లాడుతూ ఈ మూడు రోజుల ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయన్నారు. ఉత్సవాలకు గురువులు చిన్న జీయర్ స్వామీజీ ఆశీస్సులు పుష్కలంగా ఉ న్నాయన్నారు. ఆధ్యాత్మిక గురువులు తమ వీడియో సందేశాలను పంపడం ద్వారా ఈ ఉత్సవాలను ఆశీర్వదించారని తెలిపారు. దాజీ, శారదాపీఠం, జగద్గురు శంకరాచార్య భారతీ తీర్థ మహాస్వామి, జగద్గురువులు విధుశేఖర భారతీ మహాస్వామి, శతావధాని బ్రహ్మశ్రీ లలితాదిత్య చక్కని సందేశాలు పంపారన్నారు.

# ఆంజనేయ ద్వితీయ పుష్కర కుంభాభిషేక మహోత్సవం



చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి): భువనేశ్వరి సహిత పంచలింగేశ్వర నవగ్రహ పంచముఖి ఆంజనేయ స్వామి వారిచేత చేవెళ్ళ మండలం దేవుని మల్కాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి ద్వితీయ పుష్కర కుంభాభిషేక కార్యక్రమం ఏప్రిల్ 6న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి ప్రత్యేక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ వేదమూర్తులు జక్కి కృష్ణావధాని ఆశ్చర్యతమున జరుగును. ఆలయ ప్రధాన అర్చకులుగా జయం ప్రసాద్ కుమార్.. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని దేవాదాయ కమిటీ గ్రామ ప్రజలు పెద్దలు ఆహ్వానిస్తున్నారు. గురువారం ఏప్రిల్ 4న యజ్ఞశాల ప్రవేశం యజ్ఞశాల సంస్కారము అగ్ని ప్రతిష్ట ఆరతి మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగము. శుక్రవారం ఏప్రిల్ 5 న ప్రధాన దేవతా పూజలు నవగ్రహ కార్యక్రమాలు ఏప్రిల్ 4,5న సాయంత్రం భజన కార్యక్రమాలు ఏప్రిల్ 6 న దేవతా పూజలు శాంతి పౌష్టిక మంత్రహోవనములు జయతి హోమం తీర్థ ప్రసాదాల వినియోగం ఉంటుందని కావున భక్తమాసేలు అధిక సంఖ్యలో పాల్గొని దైవానుగ్రహమునకు స్వామి వారి ఆశీస్సులకు పాత్రులు కాగలరని కోరారు.

## ప్రతి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ (ఆబా కార్డు)

# ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు, ఎన్ సి డి ప్రోగ్రాంని సద్వినియోగం చేసుకోండి

షాబాద్ ప్రజా జ్యోతి (01.04.2024)... శ్రీ–యుత గౌరవనీయులు చేవెళ్ల నియోజకవర్గం లోని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దామోదర్ మరియు గోపాల్ రెడ్డి, %ఎష్ట్రశీ% వారి ఆధీనంలో అన్ని పిహెచ్ లలోని మరియు షాబాద్ మండలంలోని పిహెచ్ సి లో డాక్టర్ శ్రీనివాసులు, నసీరుద్దీన్, సూపర్వైజర్ సువర్ణ, మరియు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, వీరందరూ ఇంటింటిని దర్శించి వారి యొక్క సమాచారాన్ని సేకరించి, ఆయుష్మాన్ భారత్ పది లక్షల ఇన్సూరెన్స్ ను యూనిట్ గా అబాకార్డు ప్రతి గ్రామంలో అందరికీ తెలియ చేయడం జరుగుతుంది అదేవిధంగా ఎన్సీబీ బీపీ షుగర్ క్యాన్సర్ మరియు వీరందరికీ ఈ ఆబాకార్డు లింకు చేస్తున్నామని ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది



# కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- పదవులు అనుభవించి పార్టీ వీడిన వారి వల్ల పార్టీకి నష్టం లేదు
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి











**చేవెళ్ల ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సన్నాహాక ప్రక్రియలో భాగంగా చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య అధ్యక్షతన చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ విద్యాశాఖ మంత్రి వర్యులు మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి,ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును నియమించడం పట్ల కెసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తిని చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో గెలిపించి కేసీఆర్ కు గిఫ్టుగా ఇద్దామన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ జెడ్పీ చైర్పర్సన్ గా ఎమ్మెల్సీగా ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన హయాంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. బీసీలలో 90 కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల కోసం కృషి చేసిన నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ అని అన్నారు. పది సంవత్సరాలు పార్టీలో ఉండి పదవులు అనుభవించిన తర్వాత పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో తమ వ్యాపార లావాదేవీల కోసం పార్టీని విడిచిన నాయకుల వల్ల పార్టీకి నష్టమేమి లేదన్నారు. ప్రతి కార్యకర్త నేనే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలన్నారు. భారత ప్రధాని పీవీ నరసింహారావు భారతరత్న రావడం తెలంగాణకు గర్వ కారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీల కంటే ఎక్కువ హామీలు ఇచ్చి ప్రజలను మాయ చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉ ండాలన్నారు. కెసిఆర్ ప్రజల కోసం ప్రతిక్షణం పరితపిస్తూ ఉండేవాడని కాంగ్రెస్ హయాంలో రైతులకు కరెంటు రాలేదని కెసిఆర్ చాలా బాధపడుతున్నాడు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు పథకంతో వర్షం చినుకులు పడ్డాయి అంటే రైతు అకౌంట్లో డబ్బులు పడేయవని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పాలన అంటే పేదింటి బిడ్డకు కళ్యాణ లక్ష్మి రైతులకు రైతు బీమా రైతు వేదికలు కేసీఆర్ నాటిన చెట్లు ప్రతి ఇంటికి అందించిన నీళు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెదింటి మహిళలకు ఇస్తానన్న తులం బంగారం ఎక్కడ అని రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ 33 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ మోడీని చూసి ఓటు వేయమంటున్నారని దేశ ప్రజలకు మోడీ ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. మతం పేరుతో పబ్బం గడుపుకోవడమే బిజెపి పని అని అన్నారు. నల్లధనం తెచ్చి దేశ ప్రజల అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తానన్న హామీ ఎక్కడ పాయనో అని ప్రశ్నించారు. నేను మహేశ్వరం లో ఉన్న చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎప్పుడు మీతోనే ఉంటానన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని అన్నారు. రంజిత్ రెడ్డికి కోళ్ల ఫారం దావకానల నుంచి ప్రచారానికి ప్రజలు వస్తారని కాసాని కోసం టిఆర్ఎస్ కార్యకర్తలే అభ్యర్థిగా మారి ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. సుదీర్ఘ రాజకీయ అనుభవం, అన్నివర్గాలకు ఆప్తుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కి ఎనలేని కృషి చేసిన నాయకుడు,మాజీ జడ్పీ చైర్మన్,మాజీ ఎమ్మెల్సీ బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవాలని కోరారు.బిజెపి పార్టీ దేవుని పేరు మీద పైసలు వసూలు చేస్తారని అలాగే దేవుని పేరుతో రాజకీయాలు చేస్తారని అన్నారు. శ్రీరాముడు బిజెపి వాళ్ళకి దేవుడు కాదని అందరికీ దేవుడని అన్నారు. చేవెళ్లలో ఏప్రిల్ 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుందని సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే కాసాని జ్ఞానేశ్వర్ సేవా గుణం కలిగిన వ్యక్తి అని వ్యాపారస్తులకు ప్రజలకు సేవ చేసే వ్యక్తికి మధ్య పోరు అని ప్రజలంతా సేవ చేసే నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. జడ్పీ చైర్మన్గా ఉ న్నప్పుడు ఈ ప్రాంతానికి రోడ్లు స్కూల్స్ చెక్ డ్యామ్ నిర్మాణాలు ఇలా అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు. పార్లమెంట్ స్థానానికి నా ఎంపికకు సబిత ఇంద్ర రెడ్డి తనకు సపోర్ట్ చేసిందన్నారు. ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతోనే చేవెళ్ల పార్లమెంటు అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వానిదేవి పుట్టినరోజు సందర్భంగా సభ వేదికపై ఎమ్మెల్యే యాదయ్య మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మెతుకు ఆనంద్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కనీస వేతనాలు చైర్మన్ నారాయణ, జడ్పిటిసి శ్రీకాంత్, షాబాద్ జడ్పిటిసి అవినాష్ రెడ్డి, నవాబ్ పేట్ జెడ్పిటిసి జయమ్మ, చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, నవాబ్ పేట్ ఎంపీపీ భవాని, చేవెళ్ళ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, శంకర్పల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ బాబురావు, చేవెల్ల ఏఎంసీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు శివా రెడ్డి, నర్సింగ్ రావు, మంగలి యాదగిరి, కందాడ నాగిరెడ్డి, చోట చంద్రశేఖర్, బుర్ల మహేష్, వెంకటేష్, శేరీ రాజు, రవీందర్, పెంటారెడ్డి, తెలుగు శ్రీనివాస్, జంగారెడ్డి, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, శంకర్, రామచంద్రయ్య, ఏళ్లేష్,మహేందర్, వివిధ మండలాల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

– అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ – మంచినీటి సరఫరా విషయమై ఆకస్మిక తనిఖీ



**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** వేసవి దృష్ట్యా ప్రజలకు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు వహించాలని అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. మండల పరిధిలో సోమవారం గున్గల్ (ఇందిరానగర్) గాండ్లగూడ, యాచారంలో మంచి నీటి సరఫరా విషయమై అడిషనల్ కలెక్టర్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురువకపోవడంతో భూగర్భ జలాల నీటిమట్టం క్రమేణా తగ్గిపోవడంతో జలాశయాలైన చెరువులు, కుంటలు ఎండిపోవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితులున్నాయని అన్నారు. ఈ క్రమంలో తాగునీటి సమస్యను అధిగమించేందుకై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మంచినీటి బోర్లు ఎండిపోతే పంచాయతీల ద్వారా ప్రత్యేకంగా తాగునీటి సమస్యను పరిష్కరించేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో తాగునీటి సమస్య మరింత జటిలమయ్యే పరిస్థితులు ఉన్నాయని తాగునీటి ఎద్దడి పై ప్రభుత్వం సీరియస్ గా ఉందని విషయాన్ని అధికారులు గమనించాలన్నారు. గాండ్లగుడ గ్రామ ప్రజలు కేవలం కృష్ణా వాటర్ పైనే అధారపడి ఉన్నారని కృష్ణ వాటర్ బంద్ అయితే ఇబ్బంది అవుతుందని ప్రత్యామ్నాయంగా కళాశాల ఆవరణలో ఉన్న బోరును వాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం డిపిఓ గ్రామపంచాయతీలలోని రికార్డులను పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు క్రమంగా పొందుపరచాలని సూచించారు. జిల్లా డిపిఒ సురేశ్ మోహన్, డిఎల్పిఒ సాధన, ఆర్డబ్యుస్ డిఈ అనిరుధ్, ఎంపిడిఒ నరేంధర్ రెడ్డి, ఎంపిఒ ఉమారాణి, ఆర్ డబ్ల్యుస్ ఎఈ రజిత పంచాయతి కార్యదర్శి తిరుపతయ్య సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# శతాబ్ది టౌన్ షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం

**(ప్రజా జ్యోతి ఏప్రిల్ 01/ తలకొండపల్లి )** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి రామకృష్ణ పురం గ్రామానికి చెందిన కాసు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో సోమవారం శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి నివాసంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ శుభదినం సందర్భంగా సందర్భంగా మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం మాట్లాడుతూ శతాబ్ది టౌన్షిప్ కాసు శ్రీనివాసరెడ్డి తన వంతు సహకారం నియోజకవర్గ గ్రామాల ప్రజలకు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తుండాలని ఇక ముందు దిశలో మంచి భవిష్యత్తులో ముందుకు కొనసాగాలని ఆయన వెల్లవేలగా హాయ్ ఆరోగ్యాలతో ముందుకు సాగాలని ప్రార్థిస్తూ శ్రీనివాస్ రెడ్డికి మల్లొకసారి మాజీ సర్పంచ్ కండెమోన శ్రీశైలం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు గ్రామస్తులు సత్యం.శీను తదితరులు పాల్గొన్నారు



# సృజనాత్మకతను పెంపొందించేవి విజ్ఞాన విహారయాత్రలు

– ప్రధానోపాధ్యాయులు ఏవి రామశాస్త్రి



**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేవి విజ్ఞాన విహారయాత్రలని నందివనపర్తి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏవి రామశాస్త్రి అన్నారు. ఆదివారం నందివనపర్తి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పిఎం శ్రీ నిధులతో విజ్ఞాన విహారయాత్రలో భాగంగా నగరంలోని పలు చారిత్రాత్మక, వైజ్ఞానిక ప్రదేశాలను సందర్శించారు. నెహ్రూ జూలజికల్ పార్క్, సాలర్జంగ్ మ్యూజియం, తెలంగాణ అమ-రవీరుల స్మారక చిహ్నం, ట్యాక్బండ్, 152 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఇతర చారిత్రాత్మక నేపథ్యం కలిగిన స్థలాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడంతోపాటు గతానికి వర్తమానానికి గల సంబంధం, మేదోవికాసం, వంటి అంశాలపై అవగాహనను పెంపొందించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమావత్ కిషన్, నన్నపనేని శ్రీలత, ఆకుల పద్మశ్రీ, తన్నీరు మల్లీశ్వరి, రావి విజయరాణి, కొంపొజు మురళీధర్, బోజయ్య కలకొండ, కేతావత్ అజయ్ రాథోడ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలోని వివిధ కార్యక్రామాలలో

# పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్





**షాబాద్ ప్రజా జ్యోతి(01.04.2024)..** మహమ్మద్ ఇక్బాల్ వారి నూతన త్రాగు నీటి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి వారు ఏర్పాటు చేసి, రంజాన్ ముబరక్ దావత్ ఈ ఇఫ్తర్ విందు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ శ్రీ పామేన భీమ్ భరత్ మరియు ఎండీ సోహెల్ జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. మరియు గూడురీ శ్రీను జన్మదిన వేడుకల సందర్భంగా శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో టీ పి సీ సి కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కమ్మరి రవీందర్ ,అశోక్ ,రాహుల్ శ్రీను, వెంకటయ్య , నర్సింలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ,మన్మర్రి వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రభంజనం

– నవోదయ, సైనిక్ స్కూల్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ
– యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ .బాలరాజ్
– అధ్యాపకుల ఉత్తమ బోధన వల్లే మెరుగైన ఫలితాలు
– 18 మంది విద్యార్థులు సీట్లు సాధించడం అభినందనీయం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** నవోదయ విద్యాలయ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో నియోజకవర్గంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు తమ అత్యుత్తమమైన ప్రతిభను కనబరిచారని కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఏ బాలరాజ్ అన్నారు. బాలరాజు మాట్లాడుతూ సాయిశశివర్ధన్, సాయిసృజన్, సాత్విక్, సహస్ర, సాత్విక, హర్షిత్, పల్లవి, హర్షవర్ధన్ మొత్తం ఎనిమిది మంది ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించడంతోపాటు ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కి పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అధ్యాపకుల ఉత్తమమైన బోధన వల్లే విద్యార్థులు మె-రుగైన ఫలితాలు సాధించారని వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ ల విద్యార్థులతో పోటీపడి సీట్లు సాధించారని పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా తమ కోచింగ్ సెంటర్ ను కొనసాగిస్తున్నామని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు అందించాలన్న సంకల్పంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సీట్లు సాధించిన 18 మంది విద్యార్థులను అభినందించారు. ఈ ఏడాది నవోదయ తరగతులకు శిక్షణ వచ్చే నెల ఒకటి నుంచి ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 6302224279, 8885481117 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.



# పాఠశాలకు 100 శాతం హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని అనుగొండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో 1'వ తరగతి నుండి 5'వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులలో గత మార్చి నెలలో వందకు,వందశాతం హాజరైన 28 మంది విద్యార్థిని,విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేష్ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులు అంటే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకుని క్రమశిక్షణగా ఉండే వాళ్లనే ఉత్తమ విద్యార్థులుగా చెప్పవచ్చు అని అలాంటి విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి తల్లిదండ్రులకు, వారి పుట్టిన గ్రామానికి మంచి పేరు తెచ్చిన వాళ్ళు అవుతారని అన్నారు. అందుకే అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యి ప్రోత్సాహక బహుమతులకు అర్హతను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జే.ప్రేమ్ కుమార్ మరియు బి.టైటాస్ పాల్ లు పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ 4వ జాతర కరపత్రాలు విడుదల



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** ఏప్రిల్ 27న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్ లో పూలే అంబేద్కర్ 4వ జాతర పెద్ద ఎత్తున నిర్వహించనున్న జాతరకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరగనున్న పూలే అంబేద్కర్ 4వ జాతరకు ప్రొఫెసర్ జానపద కళాకారులు మేధావులు మరియు వివిధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని కావున పూలే అంబేద్కర్ గార్ల జీవిత చరిత్ర వారు చేసిన సేవలను వివరిస్తూ రాత్రంతా ఆట పాట మాటతో జాతర కొనసాగుతుంది కనుక మఖ్తల్ మండల టౌన్ దళితులు,బహుజనులు మరియు వివిధ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ జాతర కార్యకర్తలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని మఖ్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ కర్రే అంజి మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ 4వ జాతర మక్తల్ నియోజకవర్గం నాయకులు,బాల్ రాజు సుదర్శన్,వెంకటేష్,శీను,నర్సింహులు,అంజి, కురుమూర్తి,రాజు,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు దాహార్తి నివారణకు దోహదం

– కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్




**మౌలాలి, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** చలివేం ద్రాలు ప్రయాణికుల దాహార్తి నివారణకు ఎంతో దోహదపడతాయని మౌలాలి డివిజన్ కార్పొరే టర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరి ధిలోని ఓల్డ్ సఫిల్ గూడ సమీపంలో గల సుధా నగర్ లో కాలనీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ఆమె ప్రారంభించా రు.ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ.. కాలనీ వాసులు అందరూ, ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్ర మాలలో భాగస్వామ్యం కావడం స్ఫూర్తి దాయక మన్నారు. తమ వంతు సాయంగా వేసవి కాలం లో దప్పిక బారిన పడ కుండా ఉండేందుకు ప్రయాణీకుల సౌకర్యార్థం ఈచలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం తన కెంతో సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా, ఇక్కడ ఏర్పాటు చేసిన చలివేం ద్రం నిర్వహణ బాధ్యతను కూడా కాలనీ అసోసియే షన్ వారే తీసుకోవడం అభినందనీయమన్నారు. ఇదే విధంగా సమాజానికి మీరు సేవలు మరింత అంద చేయాలని, దీనికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నా రు. ఈ కార్యక్రమంలో సుధానగర్ కాలనీ అసో సియేషన్ సభ్యులు అప్పారావు, మల్లేష్ యా దవ్, కిరణ్ యాదవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# 'ఇఫ్తార్ విందు'కు ముస్లింలు అందరూ రండి

– ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** ఇఫ్తార్ విందుకు...ముస్లింలు అందరూ హజరు కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. సోమవారం తన క్యాంప్ ఆఫీసులో ఆయన ఇఫ్తార్ విందు గురించి ముస్లిం సోదరు లతో చర్చించారు. నేరేడ్ మెట్ లోని జీకే సరస్వతి ఫంక్షన్ హాల్ లో మంగళ వారం సాయంత్రం 5 గంటలకు తాను ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఏర్పా టు చేశానని తెలిపారు. మల్కాజిగిరి నియోజక వర్గంలోని ముస్లీం సోద రులు హాజరు కావాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీనుద్దీన్, మహమ్మద్ అలీ ఖాన్, మహమ్మద్ ఉస్మాన్, ఇబ్ర హీం అలీ, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ జావి ద్ పాషా, అహ్మద్ ఖాన్, షేక్ ఫరీద్, అనువరుద్దిన్, సయ్యద్ మోషిన్, శాదిక్ అలీ, నవాబు, అబ్దుల్ ఆఫీస్, ఫహీమ్ తదితరు లు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం



**మౌలాలి, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని కోరు తూ సోమవారం మౌలాలి లో బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూత్ నెంబర్ 265 పరిధిలోని హనుమానగర్ హిల్ ఏరియాలో ఇంటి ఇంటికి వెళ్లి బీజేపీ ఆధ్వర్యంలో రూపొందిం చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ తయారు చేసిన కర ప త్రాలను పంపిణీ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో గత పది సంవత్స రాలుగా చేసిన కార్యక్ర మాలను చూసి,ఈ సారి ఎన్నికల్లోప్రజలు 'కమలం' గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ను గెలిపించా లని మోహన్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమం లో నాయకు లు మనోజ్, మహేష్ యాదవ్, రాజు, మధు, శ్రావణ్, వేణు, సతీష్, ధనరాజ్, గణేష్, శేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

## రైతులు దళాలను ఆశ్రయించవద్దు



**సిద్దిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :** గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీఎం కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మిరు దొడ్డి మండలం లోని ధర్మారం,అక్బర్ పేట భూంపల్లి మండలం అక్బర్ పేట గ్రామాల్లో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, బి గ్రేడ్ ధాన్యానికి 21 83 రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా దళారులు కు అమ్ముకుంటే రైతులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని సూచించారు. రైతులు పండించిన పంట ను ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే నేరుగా రైతు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు .కార్యక్రమంలో వివిధ గ్రామాల సీసీలు సిద్ధిరాములు, ప్రభాకర్ ఐకెపి సిబ్బంది సతీ రెడ్డి, పద్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారుల చేతిలో పెట్టకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని, ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, పండిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం విశ్వనాథపల్లి - రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ వద్ద ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షతన వడ్ల కొనుగోలు కేంద్ర%శీ% ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 418 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రేడ్ -1 కి 2203 రూపాయలు , గ్రేడ్ -2 కి 2180 రూపాయలు క్వింటాల్ కి చెల్లిస్తున్నామని, రైతులు దళారులను నమ్మి మోసపోకూడదన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని, వెలుగు సమఖ్య డీఎం హరీష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, వెలుగు సమాఖ్య సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి సాగు నీరు విడుదల

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలానికి సోమవారం సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మండుతున్న ఎండల్లో కూడా రైతులకు నీళ్ళు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకి ధన్యవాదాలు తెలియజేశారు. రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. తమకు నీళ్ళు రావడానికి విజయ్ కుమార్ తో పాటు రైతులకు అండగా నిలిచిన స్థానిక నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారాబోయిన పార్శరాములు, బీజేపీ మండల కార్యదర్శి నల్ల మల్లేశం లను రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శులు కుంచెం రవి, కొమ్ము భాను చందు, రైతులు కుమార్, స్వామి, కనకయ్య , హరి, గణేష్, ముస్త్యాల నర్సింలు, వెంకటేష్, కిషన్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను జయప్రదం చేయాలి

– యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

– మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు



**హుస్నాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ రక్షణ కోసం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహించనున్నట్లు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు తెలిపారు. రాజ్యాంగానికి తూట్లు పొడవడానికి ప్రయత్నిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి బహుజన దళిత బలహీన వర్గాల ప్రజలు ఏకతాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సందర్భంగా అక్కన్నపేట, హుస్నాబాద్ మండలా లలో కరపత్రాలను ఆవిష్కరించినట్లు వెల్లడించారు. ఈనెల 8వ తేదీన హైదరాబాదులో జరగనున్న ముగింపు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు.

## నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలి

– ఎకరానికి 20వేల పంట నష్టపరిహారం అందజేయాలి

– ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

– క్వింటాల్ ధాన్యంకు 500 బోనస్ అందజేయాలి

– ఆర్డిఓ రామ్మూర్తికి వినతి పత్రం అందుచేత

– బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ వెల్లడి



**హుస్నాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** కరువు ప్రభావంతో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో బిజెపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మే-రకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు 2 లక్షల రూపాయల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వాలని అన్నారు. రైతులకు 2 లక్షల రు-ణమాఫీని తక్షణమే అమలు చేయాలని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలని అన్నారు. రైతు కమిషన్ ఏర్పాటు చేసి, సమగ్ర పంటల బీమా అమలుతో రైతుల తోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు బీమా పథకాన్ని వర్తింపచేయాలని అన్నారు. కొత్త సాగు విధానం తోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలని కష్టాల్లో ఉన్న రైతులను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ట్రాన్స్పోర్ట్ లారీ ఒకరికి తీవ్ర గాయాలు

– లారీలో ఇరుక్కొని డ్రైవర్ నరకయాతన

– ఎంపీ బీబీ పాటిల్ గాయపడిన వారికి సహాయం

**అల్లాదుర్గం ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)** ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరొక ట్రాన్స్పోర్ట్ లారీ ఢీకొనడంతో లారీలో ఉన్న డ్రైవర్ ఇంజిన్ లో ఇరుక్కుపోయి గంట పాటు నరకయాతన అనుభవించాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వెర్ 161 జాతీయ రహదారి సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వెనుక నుండి వేగంగా ట్రాన్స్పోర్ట్ లారీ ఢీకొట్టడంతో లారీలో ఉన్న డ్రైవర్ విజయ్ కుమార్ ఏపీ 04 %బ ఎ% 2214 లారీ డ్రైవర్ లారీ ఇంజన్లో ఇరుక్కుపోయి నరకయాతనపడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ను బయటకు తీయడానికి చాలా శ్రమించారు. ఈ రహదారిపై వెళ్తున్న జహీరాబాద్ ఎంపీ బీబీ పటేల్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రి కి తరలించేలా చూశారు. జిల్లా ఎస్పీ కి స్వయంగా ఫోన్ చేసి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.






# యువతకు ఉచిత శిక్షణ అందిస్తా..జాబ్ మేళా ఏర్పాటు చేస్తా

- ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు వెన్నుముఖగా నిలుస్తా
- సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి
- మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి





**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** నిరుపేద విద్యార్థులకు అండగా నిలబడటానికే 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తా అని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి తెలిపారు.. మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రం లోని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు భారత్ నగర్ నివాసం లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యూత్, విద్యార్థి, సోషల్ మీడియా ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడారు కలెక్టర్ గా కొత్త జీవితం ఇచ్చిన సిద్దిపేట గడ్డ, రాజకీయ జీవితానికి కూడా ఆశీర్వాదం ఇస్తుందని అకాక్షించారు.. పరిపాలనా అనుభవం ఉంది. ఈ జిల్లా సమస్యలు అన్ని తెలుసు అని ఢిల్లీ లో పోరాటం చేసి పరిష్కరిస్తానన్నారు జూన్ 4 నాడు ఎన్నికల ఫలితాలు రానున్నాయి..నేను ఎంపీ గా గెలుస్తా. నా గెలుపు ఖాయమన్నారు. ఈ గెలుపు లో యువత పాత్ర కీలకమని, ఎంతోమంది విద్యార్థులు సరైన ప్రోత్సాహం లేక వారి లక్ష్యాలు నెరవేరడం లేదన్నారు..గెలిచిన నెల రోజుల్లో .100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి మీకు అండగా నిలుస్తానన్నారు.. ట్రస్టు ద్వారా లావాదేవీలు కూడా ఆన్లైన్ లో వెబ్సైట్ లో పెట్టి పారదర్శకంగా ఉంచడం జరుగుతుందన్నారు.. నేను చనిపోయిన తర్వాత కూడా 50 ఏళ్ళు నా పేరు ఉండేలా సేవ చేస్తానన్నా.. నేను విజయం సాధించిన 9మాసాల్లో 7 నియోజకవర్గంలలో ఫంక్షన్ హాళ్లు నిర్మించి బీఆర్ఎస్ శ్రేణులకు సౌకర్యం కల్పిస్తామన్నారు... 11 సంవత్సరాలు మెదక్ జిల్లా గడ్డ మీద పనిచేశా...ఇది నా అదృష్టమని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ హోదాలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ల సహకారంతో సిద్దిపేట జిల్లాను భారత దేశ పటంలో 10వ స్థానంలో నిలిపిన ఘనత దక్కిందన్నారు.. కలెక్టర్ గా పనిచేసిన కాలంలో ఉదయం 8 గంటలకు మొదటగా వెళ్లి రాత్రి11 వరకు చివరగా వెళ్లే వ్యక్తి ని నేనేనన్నారు

**- నాన్నా నాకు కలెక్టర్ వొద్దు**

నా కుమార్తె 6వ తరగతి లో ఉండగా కలెక్టర్ కావాలని అంటే, మీరు కలెక్టర్ గా కావడంతో మిమ్మల్ని మిస్ అయ్యాను, నేను నా పిల్లలకు దూరం కాను అని అంది. నిజమే అంత స్థాయిలో కష్టపడితేనే సిద్దిపేట అభివృద్ధి జరిగింది, , నేడు ఎంపీ గా అవకాశం వొచ్చిందన్నారు. ఈ మట్టే నాకు కలెక్టర్ గా గుర్తింపు ఇచ్చింది. నా తనువు, చావు కూడా ఈ గడ్డ మీదనే ఉంటుందన్నారు. నీతి నిజాయితీగా మచ్చలేని మనిషిగా పనిచేశానన్నార. భగవంతుడు ఇచ్చిన కలెక్టర్ ఉద్యోగాన్ని బాధ్యతగా పనిచేశానన్నారు.. దేశంలోనే ఎక్కడా ఎవరికి దక్కని విధంగా ఏడున్నర ఐ ఏ ఎస్ గా పనిచేసిన ఘనత నాకు దక్కిందన్నారు. 96 లో గ్రూప్ వన్ లో అవకాశం వొస్తే ఉద్యోగం హక్కుగా భావించలేదు..బాధ్యతగా భావించా. ఎంపీగా అవకాశం ఇస్తే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో సిద్దిపేట అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

**- సోషల్ మీడియాను తిప్పి కొట్టాలి**

యువత నే పార్టీకి సారదులు వారదులు. ఈ ఎన్నికల్లో నా గెలుపు యువత కీలక పాత్ర పోషించాలి అన్నారు యువత స్ఫూర్తి ని చాటాలి అని సోషల్ మీడియా లో ఏది వాస్తవమో, అవాస్తవమో తెలియని పరిస్థితి ఏర్పడిందని, అధికార పార్టీ, కేంద్రం లోని అధికార పార్టీ ల దుష్ప్రచారం ను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. మాజీ సిఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ను..ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లో సంక్షేమం లో తేడాను ప్రజల్లో కి తీసుకెళ్లాలని సోషల్ మీడియా యువత, విద్యార్థి నాయకులను కోరారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి ఈ కార్యక్రమం లో నియోజకవర్గ యువత, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సేవ్స్ సొసైటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సేవ్స్ సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం, వేములవాడ మండల అధ్యక్షులు చందనం రవీందర్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరగగా, అధ్యక్షునిగా బోగోజి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి స్తంభంపల్లి శ్రీధర్, కోశాధికారిగా వేములవాడ ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా దర్శనాల శంకరయ్య, ఉపాధ్యక్షులుగా గణేష్, కసార్ల కరుణాకర్, స్తంభంపల్లి వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శి వేములవాడ వీరాచారి, సహాయ కార్యదర్శిగా కంచర్ల తిరుపతి, ముఖ్య సలహాదారుడు పుప్పల దేవయ్య, కార్యదర్శి చందనం సతీష్, ప్రచార కార్యదర్శి చందనం లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆంజనేయులు చారి మాట్లాడుతూ సంఘ సభ్యులను కలుపుకొని సంఘాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, విశ్వబ్రాహ్మణులకు న్యాయం చేయాలని సొసైటీ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుర్గయ్య నాగభూషణం దర్శనాల రాములు, గౌరవ ఉప అధ్యక్షులుగా శ్రీనివాస్, సంకోజి రామలింగం, ముఖ్య సలహాదారులుగా రాజురి వెంకటస్వామి, కాసరం చంద్రయ్య, స్తంభంపల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్ల అడిగే హక్కు లేదు

- ఆయనకు 100 కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి
- బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఫిరాయింపులకు ప్రోత్సహిస్తుందో చెప్పాలి
- దేశవ్యాప్తంగా బిజెపికి 400 సీట్లు ఖాయం
- మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు





**దౌల్తాబాద్/రాయపోల్ ఎప్రిల్.01 ప్రజా జ్యోతి.** మెదక్ జిల్లా ప్రజలకు వందల కోటతో సేవ చేస్తామని చెబుతున్న బిఆర్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి అంత డబ్బు ఎలా వచ్చిందో ప్రజలకు జవాబు చెప్పాలని లేనిపక్షంలో ప్రజలతో తిరుగుబాటు తప్పదని మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి మాధవ లేని రఘునందన్ రావు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో విఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... కలెక్టర్గా ఉండి జిల్లా ప్రజల రక్తం తాగిన వెంకటరామిరెడ్డిని గ్రామాల్లో ఓట్ల కోసం వస్తే తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వందల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్న బిఆర్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని. మల్లన్న సాగర్ కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని ఆయన విమర్శించారు. స్థానికేతరులకు ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి మోసపోవద్దని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బలంగా ఉందని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపుదారులకు ఎందుకు ప్రోత్సహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి ప్రభంజనం కొనసాగుతుందని 400 సీట్లతో ప్రధాని మోడీ మూడోసారి విజయం సాధించడం ఖాయమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో డబ్బు సంచులు తీసుకొని నాయకులు వస్తున్నారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఆయన యువతకు పిలుపునిచ్చారు. తాను ఓడిన గెలిచిన నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని. గత ఉప ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు రుణపడి ఉండి సేవ చేశామని. అలాగే పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల సేవకునిగా పనిచేస్తానని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల బిజెపి అధ్యక్షులు భూపాల్ రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి మంగలి యాదగిరి. నియోజవర్గ నాయకులు అంబాటి బాలేష్ గౌడ్. జిల్లా పార్టీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి. మండల మాజీ పార్టీ అధ్యక్షుడు పోతురాజు కిషన్. మండల పార్టీ నాయకులురామస్వామి గౌడ్. తొగుటమండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు. వివిధ మండలాలకు. గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి నేత నరేంద్ర మోడీ

- భారత దేశం గర్వించదగ్గ నాయకుడు మోడీ
- నీతి, నిజాయితీ, నిబద్ధదతతో నడిచే పార్టీ బీజేపీ
- కాంగ్రెస్ పార్టీ స్కాముల పార్టీ
- మాజీ ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్






**పాలకుర్తి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):-** ప్రపంచ స్థాయి నేత, భారత దేశం గర్వించదగ్గ నాయకుడు నరేంద్ర మోడీ అని మాజీ ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. సోమవారం రాత్రి నియోజకవర్గ కేంద్రంలోని మాంగల్య ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ పార్టీ నీతి, నిజాయితీ, నిబద్ధదతతో నడిచే పార్టీ అని అన్నారు. తను కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకుడినని, ప్రజల కష్టసుఖాలను ఎరిగిన మనిషినని తెలిపారు. గతంలో ప్రజారాజ్యం, బీఆర్ఎస్ పార్టీ లో పనిచేశానని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించానని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో రెండు సార్లు ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించారని తెలిపారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ తో కలిసి పనిచేయడం కోసం బీజేపీ పార్టీ లో చేరానని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త బూతు స్థాయి నుండి పనిచేయాలని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీజేపీ పార్టీ పైన ఉన్న అభిమానాన్ని ఓటు వరకు తీసుకపోవాలి కోరారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మోడి కోసం పని చేద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ లో నుండి బీజేపీ లో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాకతీయ క్లస్టర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, జిల్లా నాయకులు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూతు స్థాయి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా సమాచార కార్యాలయం ప్రిన్సిపల్ డైరెక్టర్

# జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన షెఫాలీ శరణ్



పత్రికా సమాచార కార్యాలయం ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి షెఫాలీ శరణ్. పదవీ విరమణ చేసిన శ్రీ మనీష్ దేశాయ్ స్థానంలో శ్రీమతి షెఫాలీ శరణ్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి శరణ్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ 1990 బ్యాచ్ కి చెందిన అధికారి.. మూడు దశాబ్దాలకు పైగా విశిష్టమైన కెరీర్‌లో శ్రీమతి షెఫాలీ శరణ్ ఆర్థిక, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సమాచార మరియు ప్రసార వంటి మంత్రిత్వ శాఖలకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా సేవలు అందించి ఆయా శాఖల మీడియా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం అధికార ప్రతినిధిగా కూడా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు.ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (సాంప్రదాయ ఔషధాల విభాగం/ఆయుష్ (2002-2007)), ఆర్థిక మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ (ఆర్థిక వ్యవహారాల విభాగం 2013-2017)గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఇన్ఫర్మేషన్ పాలసీ, 2000-2002)లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (%ూాణ%)గా 2007 నుంచి 2008 వరకు లోక్‌సభ మంత్రిత్వ శాఖ, లోక్‌సభ టెలివిజన్, అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి శరణ్‌కి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీనియర్ అధికారులు స్వాగతం పలికారు. ఈరోజు శ్రీమతి షెఫాలీ బి శరణ్ బాధ్యతలు చేపట్టారు. పదవీ విరమణ చేసిన శ్రీ మనీష్ దేశాయ్ స్థానంలో శ్రీమతి షెఫాలీ శరణ్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి శరణ్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ 1990 బ్యాచ్ కి చెందిన అధికారి.. మూడు దశాబ్దాలకు పైగా విశిష్టమైన కెరీర్‌లో శ్రీమతి షెఫాలీ శరణ్ ఆర్థిక, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సమాచార మరియు ప్రసార వంటి మంత్రిత్వ శాఖలకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా సేవలు అందించి ఆయా శాఖల మీడియా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం అధికార ప్రతినిధిగా కూడా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు.ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (సాంప్రదాయ ఔషధాల విభాగం/ఆయుష్ (2002-2007)), ఆర్థిక మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ (ఆర్థిక వ్యవహారాల విభాగం 2013-2017)గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఇన్ఫర్మేషన్ పాలసీ, 2000-2002)లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (%ూాణ%)గా 2007 నుంచి 2008 వరకు లోక్‌సభ మంత్రిత్వ శాఖ, లోక్‌సభ టెలివిజన్, అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి శరణ్‌కి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీనియర్ అధికారులు స్వాగతం పలికారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వెదురుగట్టలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం







**కరీంనగర్, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం చొప్పదండి మండలం వెదురుగట్టలో శ్రీరామ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం బస్తాను తూకం వేసి కొనుగోళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు యాసంగి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. వరి పంట దాదాపు కోతకు వచ్చిందని, కోసిన వెంటనే తేమ శాతాన్ని సరి చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. నాణ్యత తో తీసుకువస్తేనే ధాన్యానికి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అదనపు డిఆర్డిఓ సునీత, డిపిఎం ప్రవీణ్, ఏపీఎం నర్మదా, మండల వ్యవసాయ అధికారి వంశీ, సివిల్ సప్లైస్ డీటీలు ఉషా, కమలేశ్, అధికారులు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సామూహిక ఇఫ్తార్‌లతో మత సామరస్యానికి నాంది

- మంత్రి దామోదర్ రాజనర్సింహ





**జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** సామూహిక ఇఫ్తార్లతో మత సమరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉందని, కొందరు రాజకీయ స్వార్థంతో మతల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బ తిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిధి జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం నాయకులకు, పార్టీ శ్రేణులను మంత్రి, ఇంచార్జ్ చంద్రశేఖర్ ఖర్జూరా పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని నెల రోజులపాటు ముస్లిం సోదర సోదరీ మణులు కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటారని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, కొందరు తమ స్వార్థంతో రాజకీయ లబ్ది కోసం మతల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌సిసి చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్, పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, కోహీర్ మండల జడ్పిటిసి గురుగబాయి రాందాస్, జహీరాబాద్ మండల జడ్పిటిసి నాగిశెట్టి, ఝరాసంగం ఎంపిపి దేవదాస్, మొగుడంపల్లి ఎంపిపి ప్రియాంక గుండారెడ్డి, టిపిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బ్యాగరి రచయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు కండెం నర్సింలు, మండలాల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, రామలింగ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ మాక్సుద్ అలీ, హన్మంత్ రావు, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ అర్షద్ అలీ, కోహీర్ పట్టణ అధ్యక్షుడు శంషీర్ అలీ, బిలాల్ పూర్ సహకార బ్యాంక్ చైర్మెన్ సయ్యద్ రియాజ్, సత్వర్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాబా పటేల్, న్యాయవాది గోపాల్, న్యాల్కల్ మండల వైస్ ఎంపిపి మొహమ్మద్ గౌసోద్దీన్, సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫియోద్దీన్ న్యాల్కల్, మాజీ వైస్ ఖాజా మియా, మనియార్ పల్లి రాజ్ కుమార్, బౌగి మల్లికార్జున్, జగదీష్ రెడ్డి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి, నాగయ్యపల్లిలో ప్రభుత్వ విప్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు.ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరా లోపు రైతు భరోసా ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంత అభివృద్ధికి,ప్రజా సేవ కోసం కాదన్నారు.. గత తొమ్మిదిన్నర సంవత్సరములు అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు.. మర్రిపల్లి రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే మరిపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు. పార్టీలకతీతంగా, రాజకీయాలతో సంబంధం లేకుండా వేములవాడ నియోజకవర్గంలో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు.